జ్వాల దశ

నిజం.. నిర్భయంగా..

WWW. DASHANEWS .COM

సోమవారం 03-08-2026

సంపుటి 1 సంచిక 251

పేజీలు : 04

వెల : 1/-

PRGI No : TGTEL/25/A4195

"భూమిని కాపాడితేనే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవితం అందించగలం. పూర్వం మన పెద్దలు తిన్న స్వచ్ఛమైన ఆహారాన్ని మళ్లీ ప్రజలకు అందించాలన్నదే నా లక్ష్యం" అంటున్న వాలీ మాధవితో ప్రత్యేక ఇంటర్వ్యూ

ఆర్గానిక్ వ్యవసాయంతో ఆరోగ్య విప్లవం

వివరాలు 4లో



మంత్రి విస్తరణకు బ్రేక్.. ప్రస్తుతానికి 'కోల్డ్ స్టోరేజ్'లోనే కేబినెట్ మార్పులు

దశ, హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్‌లో ఎంతోకాలంగా చర్చనీయాంశంగా మారిన మంత్రివర్గ విస్తరణకు ప్రస్తుతానికి బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నుంచి ఢిల్లీ వరకు మూడు రోజుల పాటు జరిగిన వరుస సమావేశాలు, ఏఐసీసీ సమన్వయ కమిటీ చర్చల అనంతరం కూడా కేబినెట్ విస్తరణ లేదా పునర్వ్యవస్థీకరణకు కాంగ్రెస్ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. దీంతో మంత్రి పదవుల కోసం ఎదురుచూస్తున్న పలువురు ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలకు నిరాశ ఎదురైనట్లు సమాచారం. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యనేతలు ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో సమావేశమైనప్పటికీ, మంత్రివర్గ విస్తరణ అంశంపై ఎలాంటి నిర్ణయం వెలువడలేదని తెలుస్తోంది. ప్రస్తుతం కేబినెట్‌లో ఖాళీలను భర్తీ చేయడం లేదా మార్పులు చేపడితే పార్టీలో అసంతృప్తి పెరిగే అవకాశం ఉందని అధిష్ఠానం భావిస్తున్నట్లు సమాచారం. ఇటీవల ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్‌లో చోటుచేసుకున్న అంతర్గత విభేదాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణలో అలాంటి పరిస్థితులు తలెత్తకుండా జాగ్రత్త పడుతున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. మరోవైపు మంత్రి పదవుల కోసం సీనియర్ నేతలు తీవ్రంగా ప్రయత్నాలు కొనసాగిస్తుండగా, యువ ఎమ్మెల్యేలకు కూడా అవకాశం కల్పించాలనే ప్రతిపాదనలు తెరపైకి రావడం సమీకరణాలను మరింత క్లిష్టం చేసింది. సామాజిక వర్గాల సమతుల్యత, ప్రాంతీయ ప్రాతినిధ్యం, సీనియర్లు-జూనియర్ల మధ్య సమన్వయం వంటి అంశాలపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో విస్తరణను వాయిదా వేసినట్లు తెలుస్తోంది. ఢిల్లీ సమావేశాల్లో తెలంగాణ నాయకత్వానికి పార్టీ అధిష్ఠానం పాలనపై దృష్టి సారించాలని, సంక్షేమ పథకాల అమలును వేగవంతం చేయాలని సూచించినట్లు సమాచారం. అలాగే ప్రతి 45 రోజులకు ఒకసారి పీసీసీ సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహించాలని, ప్రభుత్వం-పార్టీ మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయాలని ఆదేశించినట్లు తెలిసింది. రాబోయే

..మిగతా 3వ పేజీలో →

రాహుల్ గాంధీకి కేటీఆర్ బహిరంగ లేఖ

రేవంత్ వ్యాఖ్యలపై స్పందించాలని డిమాండ్

దశ, హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంజినీర్లను ఉద్దేశించి చేసినట్లు ప్రచారంలో ఉన్న "క్రిమినల్ వేస్ట్" వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వెంటనే స్పందించాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆదివారం బహిరంగ లేఖ రాశారు. ఈ వ్యాఖ్యలపై మౌనం వహించడం అంటే వాటిని సమర్థించినట్లేనని పేర్కొంటూ, రేవంత్ రెడ్డితో క్షమాపణ చెప్పించి అవసరమైతే సీఎం పదవికి రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. దేశ ప్రగతిలో భారతీయ ఇంజినీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ కంపెనీలకు నాయకత్వం వహించడంతో పాటు అంతరిక్ష రంగంలోనూ విశేష సేవలందిస్తున్న వారిని "క్రిమినల్ వేస్ట్"గా అభివర్ణించడం సమంజసం కాదని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు. లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న ఇంజినీర్లను అవమానించేలా చేసిన వ్యాఖ్యలు తెలంగాణ యువత మనోభావాలను దెబ్బతీశాయని అన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందించడం రాహుల్ గాంధీ నైతిక, రాజకీయ బాధ్యత అని కేటీఆర్ స్పష్టం చేశారు. యువత, ప్రజాస్వామ్యం, రాజ్యాంగం గురించి మాట్లాడే కాంగ్రెస్ నాయకత్వం ఈ విషయంలో మౌనం పాటించడం సరైంది కాదన్నారు. యువతతో పెట్టుకుంటే దాని రాజకీయ పరిణామాలు ఎలా ఉంటాయో చరిత్ర చెబుతోందని వ్యాఖ్యానించారు. ంజినీరింగ్ విద్యార్థులతో పాటు అధ్యాపకులను కూడా రేవంత్ రెడ్డి అవమానించేలా మాట్లాడారని కేటీఆర్ ఆరోపించారు. యువత ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ఈ అంశంపై తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ

పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు

దశ, హైదరాబాద్: ఆషాఢ బోనాల ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరఫున తొలి బోనాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ సమర్పించారు. కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, సీతక్కతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఇక బోనాల సందర్భంగా ఉజ్జయిని మహంకాళి ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థాన అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. సాధారణ భక్తుల కోసం మూడు క్యూ లైన్లు, బోనాలు సమర్పించే

..మిగతా 3వ పేజీలో →

చిప్పలపల్లిలో కోతుల బీభత్సం

ఇళ్ల పై దాడులు, పొలాల్లో పంటల ధ్వంసం

భయాందోళనలో గ్రామస్తులు

దశ, నార్కట్‌పల్లి: నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం చిప్పలపల్లి గ్రామంలో కోతుల బెడద రోజురోజుకు తీవ్రరూపం దాల్చుతోంది. గ్రామంలో వందల సంఖ్యలో సంచరిస్తున్న కోతులు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు గుంపులుగా తిరుగుతూ ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలు, పండ్లు, కూరగాయలు, కిరాణా సామగ్రిని ఎత్తుకెళ్లడంతో పాటు ఇంట్లోని వస్తువులను చిందరవందర చేస్తున్నాయి. ఇళ్ల పైకప్పులపైకి ఎక్కి పెంకులు, రేకులు ధ్వంసం చేయడం, ఆరబెట్టిన బట్టలను చింపివేయడం, నీటి ట్యాంకులు, కిటికీలు, తలుపులను కూడా పాడుచేస్తున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు ఇంటి బయటకు రావాలన్నా భయపడే పరిస్థితి నెలకొంది. పాఠశాలకు వెళ్లే చిన్నారులు, పనుల నిమిత్తం బయటకు వెళ్లే మహిళలు కోతుల భయంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కొన్ని సందర్భాల్లో కోతులు తరుముకుంటూ

..మిగతా 3వ పేజీలో →

బోరబండలో మైనర్ బీభత్సం..

కారుతో 7 బైక్‌లను ఢీకొట్టి ఇద్దరిపైకి దూసుకెళ్లిన వాహనం

మీసేవకు మరో రికార్డు

ఒక్కరోజులో 2.20 లక్షల లావాదేవీలు

దశ, హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ సేవలను ప్రజలకు డిజిటల్ రూపంలో అందిస్తున్న మీసేవ (MeeSeva) మరో అరుదైన రికార్డును నమోదు చేసింది. శుక్రవారం ఒక్కరోజే 2,20,172 ఆన్‌లైన్ లావాదేవీలు విజయవంతంగా పూర్తికావడంతో దేశంలోనే అత్యధిక లావాదేవీలను అంతరాయం లేకుండా నిర్వహించిన ప్రభుత్వ డిజిటల్ సేవల వేదికగా మీసేవ నిలిచిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ సేవలను వేగంగా, పారదర్శకంగా, సులభంగా అందించాలనే లక్ష్యంతో

..మిగతా 3వ పేజీలో →

కామన్వెల్త్ గేమ్స్‌లో భారత బాక్సర్ల స్వర్ణ విజృంభణ

ఏకంగా 7 గోల్డ్ మెడల్స్

దశ, స్పోర్ట్స్ డెస్క్: కామన్వెల్త్ గేమ్స్-2026లో భారత బాక్సర్లు చరిత్ర సృష్టించారు. శనివారం జరిగిన బాక్సింగ్ ఫైనల్స్‌లో ఏకంగా ఏడు స్వర్ణ పతకాలు కైవసం చేసుకుని కామన్వెల్త్ బాక్సింగ్ చరిత్రలో భారత్‌కు అత్యుత్తమ ప్రదర్శనను అందించారు. ఈ విజయంతో భారత క్రీడా

..మిగతా 3వ పేజీలో →

స్విగ్గీ, జొమాటోకు పోటీగా ఫ్లిప్‌కార్ట్..

ఆగస్టు 15 నుంచి ఫుడ్ డెలివరీ సేవలు

దశ, బిజినెస్‌డెస్క్: ఈకామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ ఫుడ్ డెలివరీ రంగంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమైంది. ప్రస్తుతం ఆన్‌లైన్ షాపింగ్, క్విక్ కామర్స్ సేవలను అందిస్తున్న సంస్థ, ఆగస్టు 15 నుంచి బెంగళూరులో పైలట్ ప్రాజెక్ట్‌గా ఫుడ్ డెలివరీ సేవలను ప్రారంభించనున్నట్లు సమాచారం. దీంతో ఇప్పటికే ఈ రంగంలో ఆధిపత్యం చెలాయిస్తున్న స్విగ్గీ, జొమాటోకు గట్టి పోటీ ఎదురుకానుంది. ప్రస్తుతం ఫుడ్ డెలివరీ మార్కెట్‌లో స్విగ్గీ, జొమాటోలు

..మిగతా 3వ పేజీలో →

మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న సీపీ సజ్జనార్ దంపతులు

భక్తుల భద్రతకు పటిష్ఠ ఏర్పాట్లు

దశ, హైదరాబాద్: సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని హైదరాబాద్ పోలీసు కమిషనర్ సీపీ సజ్జనార్ దంపతులు ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నట్లు

..మిగతా 3వ పేజీలో →